W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

22-7-2025



## రేషన్ కార్డు అంటే ఆహార భద్రత

రేషన్ కార్డు అంటేనే ఆహార భద్రత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడారు.

05



04

## మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్

### ట్రయిల్ రన్ 24న నిర్వహించాలి: తుమ్మల

- నేషనల్ హైవే ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు మార్పు చేయాలి
- వెలుగుమట్ల అర్బన్ పార్కులో నీటి పైప్ లైన్ వేయాలి
- ఖమ్మం నగరంలో రహదారుల విస్తరణ చేపట్టాలి
- ఇళ్ళు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

రఘునాథపాలెం మండలంలోని చెరువులన్నింటిని ఈనెల 24వ తేదీ న ట్రయల్ రన్ వేసి చెరువులు నీటితో నింపే లా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.



07

## పాలేరు జలాశయం కోసం సాగర్ నీటి విడుదల

### ఖమ్మం తాగునీటి అవసరాలకు ఊరటనిచ్చే చర్యలు

ఖమ్మం జిల్లా ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు కీలక చర్యలు చేపట్టారు. పాలేరు జలాశయంలో నీటి మట్టం భారీగా తగ్గిపోవడంతో, ఈ నెల 4వ తేదీ నుండి 11వ తేదీ వరకు సాగర్ జలాశయం నుంచి మొత్తం 1.7 టీఎంసీల నీరు విడుదల చేశారు. ప్రస్తుతం పాలేరు జలాశయం నీటి మట్టం 14 అడుగులకు చేరింది. ఇది మొత్తం నిల్వ సామర్థ్యం 24 అడుగులకు గణనీయంగా తక్కువ. దాంతో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యగా ఎడమ కాల్వకు మరోసారి నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు.




06

# వరుణుడి ధాటికి వణికిన ఖమ్మం

## గోదావరి ఉప్పొంగే ప్రవాహం.. ప్రజలు అప్రమత్తం

### సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్... పిడుగుతో మేకలు, మహిళ మృతి

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలపై వరుణుడు విలయం సృష్టిస్తున్నాడు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వాగులు, వంకలు, నదులను ఉప్పొంగించాయి. భద్రాచలం వద్ద గోదావరి నది ఉద్ధృతంగా ప్రవహిస్తుండగా, సింగరేణి గనుల్లో ఉత్పత్తి నిలిచిపోయింది. రైతులకు ఆశ చూపిన వర్షం ఇప్పుడు భయాన్ని రేపుతోంది. పిడుగుల పులకరింతలో పశువుల ప్రాణాలు పోతున్నాయి. తోటలో మేకల గుంపును, పొలంలో పనిచేస్తున్న మహిళను మింగేసిన ఈ వానలు ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పెను ప్రమాద సంకేతాలను ఇచ్చాయి. అధికారులు అప్రమత్తమవ్వాలని హెచ్చరికలు జారీ చేస్తూ, ప్రజలు హుటాహుటిన ప్రత్యామ్నాయ మార్గాలు వెదుక్కుంటున్నారు.

ఖమ్మం మహా

#### సింగరేణిలో ఉత్పత్తికి బ్రేక్

వర్షపు నీరు ఉపరితల గనుల్లోకి చేరడంతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. పనులు నిలిచిపోవడంతో కార్మికులకు ఉపాధి సమస్యలు, సంస్థకు నష్టాలు తలెత్తే అవకాశం ఉంది. భద్రాచలం, కొత్తగూడెం, కల్లూరు ప్రాంతాల్లోని గనుల్లో యంత్రాలు పనిచేయలేని స్థితి ఏర్పడింది.

#### గల్లంతవుతున్న గేదెలు

మల్లారం గ్రామంలో కురిసిన అకాల వర్షానికి నల్లవాగు ఉప్పొంగి ప్రవహించడంతో ఆరు గేదెలు గల్లంతయ్యాయి. నలమల రామకృష్ణ, వనమా రామకృష్ణ, మందడపు తేజ అనే రైతుల పాడి గేదెలే ఇవి. భారీ పెట్టుబడులతో పెంచిన పశువులు ఒక్కసారిగా పోవడంతో ఈ కుటుంబాలు దివాళా మోగుతున్నాయి.

# ఇది నాయకుల ఎన్నిక కాదు కార్యకర్తల ఎన్నిక!

- ప్రతి గ్రామాన్ని బీజేపీ కోటగా మార్చండి
- రుణమాఫీ మాయ, పల్లె ప్రగతి గాలిమాట
- ఇంటింటికీ మోదీ అభివృద్ధి సందేశం తీసుకెళ్లండి
- కార్యకర్తలే పార్టీ విజయానికి పునాది కావాలి
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు





**ఖమ్మం, మహా:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతి బీజేపీ కార్యకర్త ఒక ఛాలెంజ్‌గా తీసుకొని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మంలో బీజేపీ నిర్వహించిన ప్రత్యేక కార్యశాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇది నాయకుల ఎన్నిక కాదు... కార్యకర్తల ఎన్నిక!" అని ... గ్రామ అభివృద్ధికి నిధులు వచ్చేది మన ప్రభుత్వాల నుంచే అని స్పష్టం చేశారు. గ్రామీణ స్థాయిలో ప్రతీ స్థానంలో బీజేపీ పోటీచేయాలని, ప్రతి ఓటు జాతీయ అభివృద్ధికి పునాదిగా మారాలని ఆయన పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్లండి

గత రెండేళ్లుగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామీణ పాలన పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. "నరేంద్ర మోడీ ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేయకపోతే గ్రామాల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉండేది," అని గుర్తు చేశారు. ప్రతి గ్రామానికి వెళ్లి, ఇంటింటికీ చేరి మోదీ ప్రభుత్వ అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. బలమైన కార్యాచరణ ద్వారానే బీజేపీ స్థానిక ఎన్నికల్లో విజయం సాధించగలదని స్పష్టం చేశారు. ఈసారి ఓటుతో గ్రామాన్ని గెలిపించాలి... దేశాన్ని ముందుకు నడిపించాలి," అని ఆయన నినాదం ఇచ్చారు.

### క్షేత్రస్థాయిలో పని చేయండి గెలుపే లక్ష్యం

నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ – "ఇప్పటికైనా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలోకి వెళ్లాలి. ఇంటింటికీ చేరాలి. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, మోసాలను ప్రజలకు వివరించాలి. బీజేపీని ఒక్కొక్క స్థానంలో గెలిపించే దిశగా కృషి చేయాలి," అని పిలుపునిచ్చారు. ఈ కార్యశాలలో జిల్లా కన్వీనర్ ఇవి రమేష్,రాష్ట్ర నాయకులు గెంటాల విద్యాసాగర్ రావు, సన్నీ ఉదయ్ ప్రతాప్,దేవికి వాసుదేవరావు,దిద్దుకూరి వెంకటేశ్వరావు,నున్నా రవి, నంబూరి రామలింగేశ్వరరావు, పుల్లారావు యాదవ్, దొంగలు సత్యనారాయణ, సుదర్శన్ మిశ్రా, నలగట్టు ప్రవీణ్, నెల్లూరి బెనర్జీ, రాజేష్ గుప్తా, వేల్పుల సుధాకర్,వీరవెల్లి రాజేష్ ,విజయ రెడ్డి, నకరీకంటే వీరభద్రం, పమ్మి అనిత, టి. రవీంద్రనాథ్, రుద్రగాని మాధవ్, కొమిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### పల్లె ప్రగతి మాయమాటగా మిగిలింది జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు

కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనపై తీవ్రమైన విమర్శలు గుప్పించారు. రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ కేవలం మాటల్లోనే మిగిలిపోయిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో లక్షలాది మంది రైతులు ఇప్పటికీ రెండెకరాలకుపైగా రుణ భారం మోస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు వరి బోనస్ విషయంలో ప్రభుత్వం న్యాయం చేయలేదని, ఎండాకాలంలో కొనుగోలు చేసిన ధాన్యానికి ఇప్పటికీ చెల్లింపులు రాకపోవడం సరికొత్త మోసమని చెప్పారు. విత్తనాల విషయంలోనూ నకిలీ విత్తనాలతో వ్యవసాయం దెబ్బతింటోందని, అసలు విత్తనాలు దొరకని పరిస్థితిని తీవ్రంగా విమర్శించారు. "వాణిజ్య వర్గాల పక్షపాతం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యుత్ కొరతలు, సాగునీటి సమస్యలు గ్రామీణ ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో మూడుమంది మంత్రులు ఉన్నా కూడా పరిస్థితి యథాతథంగా ఉండడం ప్రభుత్వ నిర్వాకాన్ని ప్రతిబింబిస్తోంది," అని ఆయన వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇల్లు, యువశక్తి కార్డులు, రేషన్ పథకాలు వంటి సంక్షేమ పథకాలను కూడా కేవలం రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం ద్వారా ప్రభుత్వం దారితప్పిన పాలన సాగిస్తున్నదని ఆరోపించారు. నిజమైన అర్హులను పట్టించుకోకుండా అనర్హులకు లబ్ధులు చేకూర్చుతున్నారని విమర్శించారు.

## లంకపల్లి గుట్టపై మహిళ మృతదేహం లభ్యం

**పెనుబల్లి, జులై 21: మహా:** మండల పరిధిలోని లంకపల్లి గ్రామ శివారులో కుక్కల గుట్టపై మహిళ మృతదేహం లభ్యమయింది. పశువుల కాపరుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం పూర్తిగా శిథిలావస్థకు చేరి అస్తిపంజరంగా మారింది. మృతురాలి వయసు సుమారు 26 సం" 30 సంవత్సరాలు ఉండవచ్చునని అస్తిపంజరం శిథిలాలను ఫారెన్సిక్ ల్యాబ్ కు తరలించి ఖచ్చితమైన నిర్ధారణ రానున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## అరకపట్టిన ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో తన వ్యవసాయ భూమిలో పంచెకట్టుతో అరకపట్టి పత్తిచెనులో పాటు చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య రైతులు ఆరుగాలాల కష్టపడి వ్యవసాయం చేసిన కనీస పెట్టుబడి వచ్చే పరిస్థితి లేని తరుణంలో అరక పట్టి పాటు చేయడంతో పలువులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీఐ తాటిపాముల సురేష్, టేకులపల్లి ఎస్సై రాజేందర్ బోడు ఎస్సై, శ్రీకాంత్, ఆత్మ కమిటీ చైర్మన్. బోడ మంగీలాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరి సతీష్, భద్రం, సాదిక్ పాల్గొన్నారు.



## కుల బహిష్కరణ

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం రోళ్ళపాడు గ్రామంలో భూ వివాద నేపథ్యంలో ఒక కుటుంబాన్ని గ్రామ పెద్దలు కుల బహిష్కరణ చేయడం మండలంలో కలకలం సృష్టించింది గ్రామానికి చెందిన పూణ్యం రామస్వామి వెంకటరమణ కుటుంబాన్ని భూమి వివాదం నేపథ్యంలో కుటుంబాన్ని బహిష్కరిస్తున్నట్టు మైక్ తో గ్రామంలో చాటింపు వేశారు పెద్దల సమక్షంలో కుల బహిష్కరణ తీర్మానం జరిగిందని వారి వ్యవసాయ పనులకు వెళ్లిన వారిని వారితో మాట్లాడిన 50వేల రూపాయలు జరిమిన అంటూ చాటుకు వేశారు విషయాన్ని బాధితులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య టేకులపల్లి పోలీసుల దృష్టికి తీసుకు వెళ్లినట్టు సమాచారం ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## బోనాల జాతరలో ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి, జూలై 21: మహా:** మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి గ్రామంలో గ్రామ ప్రజల క్షేమాన్ని ఆశిస్తూ గ్రామదేవతల బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా దేవాలయాన్ని సందర్శించారు నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్. సకాలంలో వర్షాలు కురవాలని పంటలు సమృద్ధిగా పండి నియోజకవర్గ రైతుల కుటుంబాలలో ఆనందాలు వెల్లివెరియాలని గ్రామ ప్రజలతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజనారాణి, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాదె చెన్నారావు, బత్తుల భరత్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం చింతకాని మండలంలో పర్యటన

**చింతకాని ,మహా:** మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం పర్యటించారు ఈ సందర్భంగా గాంధీనగర్ గ్రామంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ ,నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. భట్టి విక్రమార్క ఎప్పుడొచ్చినా వర్షమే అని అన్నదాతల ఆనందాన్ని వ్యక్తం చేశారు. భట్టి విక్రమార్క నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా వర్షమే.. ఆయన వస్తూనే వర్షాన్ని వెంటబెట్టుకోస్తారు అన్న మాట సోమవారం నియోజకవర్గమంతా మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. వర్షం అంటే పల్లె జనం అంతా హర్షిస్తారు.. దానికి తోడు వరాలు కురిపించే, అభివృద్ధి పూలు పూయించే మనసున్న నేతకు వర్షం జత కావడంతో సోమవారం నియోజకవర్గం అంతటా ఆనందోత్సాహాలు వ్యక్తం అయ్యాయి.

# వర్షాల పట్ల ప్రజలు అందరు జాగ్రత్తగా ఉండాలి: ఎస్సై నాగరాజు



**కూసుమంచి, మహా:** గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలపట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం కూసుమంచి ఎస్సై నాగరాజు అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం.. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపారు. కావున మండలంలోని లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే వారితోపాటు, చెరువులు, కుంటలకు సమీపంలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగరాజు కోరారు. ఈ సమయంలో ఎవరుకుడా చేపలకు వేటకు వెళ్లకూడదని, ఇనుప విద్యుత్ స్తంభాలు తాకరాదని, గృహం విద్యుత్ వినియోగంలో జాగ్రత్తల అవసరమని సూచించారు. ఎక్కడైనా వాగులు, కాలువలు పొంగి పొర్లిన, ఏవైనా ప్రమాదాలు సంభవించిన వెంటనే పోలీసులకు సమాచారం తెలపాలని కోరారు.

# అంగరంగ వైభవంగా బోనాలు



**ఖమ్మం అర్బన్,మహా:** ఖమ్మం రెడ్డి పల్లి గ్రామం మారెమ్మ గుడి ప్రాంతంలో ఆషాడ మాసం బోనాల పండుగను గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు . తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాలను మహిళలు భక్తి శ్రద్దలతో తయారుచేసి డప్పు వాయిద్యాలతో , మేళతాళలతో , నృత్యలతో ఊరేగింపుగా వెళ్లి మారెమ్మ దేవాలయంలో ఉన్న అమ్మవారికి నైవేద్యం సమర్పించి బోనాలతో మొక్కులు చెల్లించి ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో , సిరి సంపదలతో , పాడిపంటలతో , సుఖ సంతోషాలుగా ఉండాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో ఆలయం ప్రధాన అర్చకులు రామశర్మ , గుర్రం పద్మ , నాగమణి , వరలక్ష్మి , రంగమ్మ , తీగల నాగమణి , అనుమల పద్మ పాల్గొన్నారు .

# సాగర్ జలాలు వెంటనే విడుదల చేయాలి



**ఖమ్మం, మహా:** సాగర్ ఆయకట్టు లో వరి నాట్లు పూర్తి చేయుటకు సాగర్ జలాలు విడుదల చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం లో పోతినేని మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు రైతులు సాగర్ జలాలు వస్తాయనే ఆశతో వర్షలకు వరి నారుమళ్లు పోసి నాట్లు వేయటం కు సిద్ధం అవుతున్నారన్నారు.సకాలంలో సాగర్ జలాలు విడుదల చేసి వానాకాలం వరి పంట సాగర్ ఆయకట్టు లో పండించేందుకు జిల్లా మంత్రులు మరియు జిల్లా కలెక్టర్ ఇతర ఇరిగేషన్ అధికారులు తక్షణమే చొరవ చూపాలన్నారు. పంటల సీజన్ ప్రారంభం అయినందున జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. సొసైటీలలో యూరియా నిల్వలేకపోతే రైతులు ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు సిండి కేట్‌గా మారి కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తారు. దీని వల్ల సరైన సమయంలో పంటలకు యూరియా వేయలేని పక్షంలో పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రభుత్వం ఈ అంశాలనీతిని పరిగణలోకి తీసుకొని సకాలంలో అవసరమైన మేరకు రైతులకు యూరియా అందుబాటు లో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్,కళ్యాణ వెంకటేశ్వరరావు, వై విక్రమ్, బండి పద్మ బొంతు రాంబాబు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు తో పాటు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు హాజరైనారు.

# పిడుగుపాటుకు 15 మేకలు మృతి

- శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలి ...
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు





**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 21 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో మల్లెల హనుమంతరావు జామాయిల్ తోట వద్ద, సోమవారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కారణంగా స్థానిక సిపిఎం నాయకుడైన కేసు పాక శ్రీనుకు చెందిన 15 మేకలు పిడుగుపాటుతో మరణించాయి. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ జిల్లా ప్రతినిధిని బృందం సంఘటన స్థలానికి వెళ్లి మేకలు మరణించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కేసుపాక శ్రీనివాస్ కుటుంబానికి ఆధారంగా నిలిచిన మేకల అకాల మరణం పట్ల తీవ్ర దిబ్బంతిని వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, కుటుంబానికి జీవనాధారమైన మేకలు పిడుగుపాటుతో మరణించిన నేపథ్యంలో, శ్రీను కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో ఇటువంటి సంఘటనలు సహజంగా చోటు చేసుకుంటాయని, ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే ఈ విషయాన్ని పరిశీలన చేసి శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకల శ్రీనివాస్, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, వీర్ల రమేష్ , సిపిఎం సుజాతనగర్ మండల నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించండి



**భద్రాద్రి కొత్తగూడెం/ఇల్లందు జూలై 21 (మహా):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని 21 పిట్ ఏరియా తిలక్ నగర్ మరియు విజయలక్ష్మి నగర్ లలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఇందులో భాగంగా కాలానీలలోని ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. ఈ సోదాలలో సరిగ్గా పత్రాలు లేని 15 ఆటోలు,52 బైకులను సీజ్ చేసి జరిమానాను విధించడం జరిగిందన్నారు. అదేవిధంగా గంజాయి వంటి ప్రభుత్వ నిషేధిత పదార్థాలను కనుగొనడానికి నార్కోటిక్ డాగ్స్ ద్వారా సోదాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం అక్కడి స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇల్లందు డిఎస్పి చంద్రభాను పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ సూచనలు మేరకు ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 80 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఎంపీలపై దాడులను ఆపాలి

- గ్రామీణ వైద్యుల సేవలకు పెరుగుతున్న ప్రజా ఆదరణ
- ఆర్ఎంపీలకు గుర్తింపునిచ్చేంత వరకు పోరాటమే
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి
- గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలి
- గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల



**కారేపల్లి, మహా:** నిత్యం గ్రామాలలో ప్రజలతో మమేకమై జీవిస్తూ ప్రాథమిక వైద్యం చేసుకుని జీవించే గ్రామీణ వైద్యులపై ఐఎంసి,ఐ ఎం ఏ డాక్టర్ల దాడులను ఆపివేసి గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించి స్వేచ్ఛగా గ్రామాలలో వైద్యం చేసుకునే వెసులుబాటు కల్పించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లిలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపి,పిఎంపీలకు ప్యారా మెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇచ్చేందుకు నిధులు మంజూరు చేసిన శిక్షణ ఇచ్చిన విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పారామెడికల్ బోర్డు కు సరిపడా నిధులు విడుదల చేసి ఆర్ఎంపీపీ ఎంపీలకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వాలనికోరారు.ఎలాంటి రహదారి సౌకర్యంలేని మారుమూల ప్రాంతాలలో సైతం రేయి అనక పగలనక పేద ప్రజలకు సేవా భావంతో అతి తక్కువ ధరకు మారుమూల పల్లె ప్రజలకు ప్రాథమిక వైద్యం అందిస్తున్న ఆర్.ఎం.పి,పి.ఎం.పిలపై కొంతమంది క్వాలిఫైడ్ డాక్టర్లు కక్ష పూరితంగా వ్యవహరిస్తూ ఎలాంటి వైద్య సేవలు అందించరాదని గ్రామ గ్రామం తిరుగుతూ ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను సీజ్ చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఆర్ఎంపీలపై దాడులు చేసి క్లినిక్ లను సీజ్ చేస్తే ప్రజల తిరుగుబాటుకు గురికాక తప్పదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ వైద్యులకు గుర్తింపు నివ్వాలన్నారు. ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ లక్ష్యం పూర్తి కావాలంటే గ్రామీణ వైద్యులను ప్రభుత్వపరంగా అందించే వైద్య సేవలలో భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు. మంత్రులు ప్రజాప్రతినిధులు గ్రామీణ వైద్యుల గుర్తింపు కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి ప్రస్తుతం ప్రభుత్వంలో భాగస్వాములైన మంత్రులు,ప్రజా ప్రతినిధులు గ్రామీణ వైద్యులకు గుర్తింపు వచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని జిల్లా అధ్యక్షులు పిట్టల కోరారు. ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక వైద్యం మాత్రమే చేస్తున్నారని అలాంటి వారిని స్వేచ్ఛగా గ్రామాలలో వైద్యం చేయించుకోనివ్వాలని ప్రభుత్వ వైద్యాధికారులు క్వాలిఫైడ్ డాక్టర్లకు ఆయన సూచించారు. ఆర్ఎంపీలకు గుర్తింపు ఇవ్వనిచో తెలంగాణ రాష్ట్రంలోని అన్నీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేసి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటరామయ్య, ఆకారపు రఘు,గణితి సైదులు,శివ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై జగదీశ్

**తిరుమలాయపాలెం జులై 21మహా:** ఆకాలంగా కురుస్తున్న వర్షాలపట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఎస్సై కూచిపుడి జగదీశ్ అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం.. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపారు. కావున మండలంలోని లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే వారితోపాటు,చెరువులు, కుంటలకు సమీపంలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జగదీశ్ కోరారు. ఈ సమయంలో ఎవరుకుడా చేపలకు వేటకు వెళ్లకూడదని,ఇనుప విద్యుత్ స్తంభాలు తాకరాదని,గృహం విద్యుత్ వినియోగంలో జాగ్రత్తల అవసరమని సూచించారు. ఎక్కడైనా వాగులు, కాలువలు పొంగి పొర్లిన,ఏవైనా ప్రమాదాలు సంభవించిన వెంటనే సెల్: 87126 59136–8712659137 నెంబర్ల ద్వారా సమాచారం తెలపాలని కోరారు.

## గేదె వద్ద పంచాయతీ... దంపతులపై దాడి



**నేలకొండపల్లి, జూలై 21 మహా :** గేదె గురించి జరిగిన పంచాయతీ కి సంబంధించి....ఓ దంపతుల పై దాడికి పాల్పడిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని శంకరగిరితండా కు చెందిన బాణోత్ నాగేశ్వరరావు ఇంట్లోకి వేరే వారి గేదె వస్తుందని...చెప్పటంతో ఇరువర్గాల వారికి పంచాయతీ జరిగింది. అరుపులు, కేకల మధ్య వివాదం తారా స్థాయి కి చేరింది. దీంతో ప్రత్యర్థి వర్గం వారు నాగేశ్వరరావు అతని భార్య పై దాడి చేసి గాయపరిచారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స అనంతరం..స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాగా తమ దంపతులపై ఇంటి పై దాడి చూసి గాయపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు విలేకర్ల వద్ద వాపోయారు.

## మాజీ డిప్యూటీ తహశీల్దార్ వీరభద్రం మృతికి సంతాపం



**నేలకొండపల్లి, జులై 21 మహా:** స్థానిక మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్గా, డిప్యూటీ తహశీల్దార్ గా పని చేసి పదవీ విరమణ పొందిన జీ.వీరభద్రం మృతి కి పలువురు సంతాపం ను ప్రకటించారు. మండలం లో పని చేసినప్పుడు ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందారు.. ఆయన సోమవారం ఆకాల మృతి పట్ల పలువురు సంతాపంను ప్రకటించారు. పలువురు ఖమ్మం లోని ఆయన నివాసంలో మృతదేహం ను సందర్శించి నివాళుఏలు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఎం జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు, కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, రావెళ్ల కృష్ణారావు, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, యడవల్లి నాగరాజు, కొమ్మినేని విజయబాబు, పాకనాటి కన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి: పువ్వాడ



**ఖమ్మం , మహా:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు సూచించారు. ప్రజా సంబంధాలను మరింత మెరుగుపర్చుకోవడం ద్వారా పార్టీ బలపడుతుందని ఆయన తెలిపారు. పార్టీ 23వ మహాసభలో కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్, సహాయ కార్యదర్శిగా ఎన్నికైన –జమ్ముల జితేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు నేతృత్వంలో సోమవారం పువ్వాడను తన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పువ్వాడ మహాసభలు జరిగిన తీరు, చర్చలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. తనను కలిసిన నూతన నాయకత్వంతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పార్టీ పునర్ వైభవానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, పుచ్చకాయల కమలాకర్, మేకల శ్రీనివాసరావు, రవీంద్రబాబు, యానాలి సాంబశివరెడ్డి, కౌన్సిల్ సభ్యులు నూనె శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్

**ఖమ్మం, మహా:** రఘునాథపాలెం మండలంలోని చెరువులన్నింటిని ఈనెల 24వ తేదీ న ట్రయల్ రన్ వేసి చెరువులు నీటితో నింపే లా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న పనులన్నీటిని సత్వరమే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సబ్ స్టేషన్ నిర్మాణం కోసం యన్.పి.డి.సి.యల్ సిఎండి వరుణ్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ అడ్వైజర్ శ్రీ పెంటా రెడ్డి గారితో మాట్లాడి ఈనెల 24వ తారీఖున ట్రయిల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పై కోడుమూరు గ్రామం వద్ద ఉన్న హై టెన్షన్ లైన్ ను తక్షణమే మార్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో డైరెక్టర్ లతా వినోదకు సూచించారు. నేషనల్ హైవే మరియు ట్రాన్స్కో అధికారులు సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

మహా పత్రిక
ANN తెలుగు

## యూఎస్పిసి దశల వారి పోరాటాన్ని జయప్రదం చేయండి

**టేకులపల్లి - మహా :** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో దశలవారి పోరాటాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్)జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ కోరారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని,పిఆర్సి నివేదికను వెలువరించి వెంటనే పిఆర్సి ప్రకటించాలని,ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీల షెడ్యూల్ ప్రకటించాలి,అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించాలి,గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో పండిట్ పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని,డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలి,జీవో నెంబర్ 25ను సవరించాలి,ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు,40 మంది పిల్లలు దాటితే ఐదు గురు టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.



## సమిష్టి నిర్ణయంతో వ్యక్తిగత బాధ్యతలను నిర్వర్తించండి

**ఖమ్మం సిటీ, మహా:** భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి సమిష్టి నిర్ణయాలు, వ్యక్తిగత బాధ్యతలు నిర్వర్తిస్తూ బలోపేతం కావాలని కూనంనేని సాంబశివరావు సూచించారు. నూతన నాయకత్వం సమర్థవంతంగా పనిచేయాలని నూతన ప్రాంతాలకు పార్టీ విస్తరించే -దిశగా కార్యక్రమాలను తీసుకోవాలని ఆయన కోరారు. సిపిఐ 23వ జిల్లా మహాసభలో జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్, సహాయ కార్యదర్శిగా ఎన్నికైన జమ్ముల జితేందర్రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొని ఇద్దరిని శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు హాజరై నూతన నాయకత్వాన్ని -అభినందించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీకి ఒక చారిత్రిక నేపథ్యం ఉందని అనేక పోరాటాలతో వినతికెక్కిందన్నారు. పాలక వర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బహుముఖ పోరాటాలకు క్యాడర్ను సిద్ధం చేయాలన్నారు. పార్టీ శత వసంతాల ముగింపు సభ ఖమ్మంలో జరగనుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. డిసెంబర్ 26న ఐదు లక్షల మందితో బహిరంగ సభ జరగనుందని ఇందుకు సంబంధించి త్వరలోనే ఆహ్వాన సంఘాన్ని -ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు -యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

**కారేపల్లి, మహా :** సింగరేణి మండలంలో బీఆర్ఎస్ నుండి. ఎర్రబోడు, మాణిక్యారం, దుబ్బతండా గ్రామపంచాయతీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌కు జై కొట్టారు.వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ సర్పంచ్‌లు భూక్యా రంగారావు, అంగోత్ మత్రు, నాయకులు అంగోత్ శంకర్, అడప పుల్లారావు లు బోనకల్ మండల ముష్టికుంట విచ్చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిశారు. భట్టి సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఉపముఖ్యమంత్రి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ కార్యకర్తలుగా పేదల అభ్యున్నతికి పాటుపడాలని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేదలకు అందేలా చూడాలని ఈసందర్భంగా ఉపముఖ్యమంత్రి నూతన కార్యకర్తలకు సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, నర్సింగ్ శ్రీనివాసరావు, బానోత్ దేవ్లానాయక్, పెద్దబోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోషయ్య, కడియాల సుధాకర్, కుర్సంసత్యనారాయణ,చాగంటి వెంకటేశ్వర్లు, ఎండీ.హనీఫ్, వాంకుడోత్ కృష్ణ, సట్టు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డు అంటే ఆహార భద్రత

- 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం దేశంలోనే ఒక రికార్డు
- అభివృద్ధి, సంక్షేమం జోడెట్ల మాదిరిగా పరుగులు పెట్టిస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**మధిర, మహా:** రేషన్ కార్డు అంటేనే ఆహార భద్రత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాదు, సన్న బియ్యం కూడా ప్రజా ప్రభుత్వంలో పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని అన్నారు. లబ్ధిదారుల సంఖ్య రీత్యా చూసినా, సన్న బియ్యం వారీగా చూసిన ఈ దేశంలో ఆహార భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన వాళ్ళు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు పేరు నమోదు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు, మార్పుల కోసం గత పది సంవత్సరాలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన ఫలితం కనిపించలేదని తెలిపారు. ఒక మధిర నియోజకవర్గంలోనే కొత్తగా 13,767 మంది లబ్ధిదారులకు ఒకేరోజు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం అన్నారు. రేషన్ కార్డులో జారీ అనేది ఉమ్మడి రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ కాగా ప్రతి సంవత్సరాలు పరిపాలించిన వారు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండగా ఈ పథకం కింద రాష్ట్రంలోని 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఇటీవలే తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతులకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేశాం అని అన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 21 (మహా):** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని, అనేక సంవత్సరాల నుండి సింగరేణి లాభాల బాటలలో, అభివృద్ధి లో భాగస్వామ్యం వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల న్యాయం చేయాలని వారికి జీతాలను వెంటనే పెంచి చిరకాల ఆకాంక్షను తీర్చాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు కొత్తగూడెం బ్రాంచ్ ఉపాధ్యక్షులు భూక్య రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల వద్ద కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఎప్పటికప్పుడు కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో ఆటలాడుకుంటూ, వారి ఆశలతో ,అస్తిత్వంతో ఆటలాడుకోవడం సరైనది కాదన్నారు. కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచుతామని మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరంతరం సింగరేణి లాభాల లోనే ఉంటుందని అటువంటి లాభాల దిశగా నడుస్తున్న సింగరేణి అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు వర్కర్ల జీతాలు వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు . ఎప్పటికప్పుడు ప్రభుత్వం పెంచుతామని పత్రికా ప్రకటనలకు, మీడియా ముందు చెబుతున్నారే తప్ప ఆచరణలో మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని వారు విమర్శించారు .ఇటువంటి పద్ధతులు మానుకోవాలని భవిష్యత్తులో కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీగా జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి కార్యాచరణను రూపొందిస్తున్నామని ఆయన కార్మికులకు తెలిపారు .ఈ పోరాటంలో కార్మికులు ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు గుగులోత్ సక్రం, మాతంగి రాజేష్ ,భాస్కర్ ,రాణి ,సంజీవ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# వరుణుడి ధాటికి వణికిన ఖమ్మం

**ఖమ్మం, మహా:** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలపై వరుణుడు విలయం సృష్టిస్తున్నాడు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వాగులు, వంకలు, నదులను ఉప్పొంగించాయి. భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుండగా, సింగరేణి గనుల్లో ఉత్పత్తి నిలిచిపోయింది. రైతులకు ఆశ చూపిన వర్షం ఇప్పుడు భయాన్ని రేపుతోంది. పిడుగుల పులకరింతలో పశువుల ప్రాణాలు పోతున్నాయి. తోటలో మేకల గుంపును, పొలంలో పనిచేస్తున్న మహిళను మింగేసిన ఈ వానలు ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పెను ప్రమాద సంకేతాలను ఇచ్చాయి. అధికారులు అప్రమత్తమవ్వాలని హెచ్చరికలు జారీ చేస్తూ, ప్రజలు హుటాహుటిన ప్రత్యామ్నాయ మార్గాలు వెదుక్కుంటున్నారు. గత మూడు రోజులుగా అఖండ వర్షం కురుస్తూనే ఉంది. సగటున 4 సెం.మీ వర్షపాతం నమోదవుతోంది. ఎన్‌కూర్, తల్లాడ, వైరా, సుజాతనగర్, జూలూరుపాడు, కొత్తగూడెం మండలాల్లో వర్షపాతం మరింత అధికంగా నమోదై వాగులు ఉప్పొంగుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు గోదావరిని మళ్లీ ఉధృతంగా ఉరకలేస్తున్నాయి. దుమ్ముగూడెం, భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం పెరుగుతుండటంతో అప్రమత్తత కీలకమవుతోంది. ప్రస్తుతం 12.అడుగుల వద్ద వరద ప్రవాహం నమోదైంది. వర్షపు నీరు ఉపరితల గనుల్లోకి చేరడంతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. పనులు నిలిచిపోవడంతో కార్మికులకు ఉపాధి సమస్యలు, సంస్థకు నష్టాలు తలెత్తే అవకాశం ఉంది. భద్రాచలం, కొత్తగూడెం, కల్లూరు ప్రాంతాల్లోని గనుల్లో యంత్రాలు పనిచేయలేని స్థితి ఏర్పడింది. వర్షాల తీవ్రతకు వాగులు ఉప్పొంగి పలు గ్రామాల రహదారులను ముంచెత్తాయి. ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడుపేట-కాల్వొడ్డు మధ్య మున్నేరు చప్టా పై అధికారులు వాహన రాకపోకలను నిలిపివేశారు. ఇప్పటికే కొత్త వంతెన పనులు కొనసాగుతుండగా, ప్రస్తుతం పాత చప్టా కూడా మూసివేయడంతో ట్రాఫిక్ పూర్తిగా బైపాస్‌కు మళ్లించబడింది. దీనివల్ల బైపాస్ రోడ్డులో ట్రాఫిక్ జామ్‌లకు దారితీసింది.

## పిడుగులు.. మేకలు, మహిళ ప్రాణత్యాగం

**భారీ వర్షాలు పిడుగులు, ఉరుములతో కలసి ప్రాణాలను బలితీస్తున్నాయి. సుజాతనగర్ మండలంలోని మల్లెల హన్మంతరావు జామాయిల్ తోటలో కాసాని ఐలయ్యకు చెందిన 15 మేకలు పిడుగు బారిన పడి మృతిచెందాయి. వాటి విలువ రూ.1.5 లక్షలుగా అంచనా వేయబడింది. ఇదే మండలంలోని బోటిగూడెంలో పొలంలో నాటు వేస్తున్న కోరం రమణ అనే మహిళకు పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందింది. వరుసగా ఎదురవుతున్న ప్రకృతి విపత్తుల నేపథ్యంలో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.**

## వానకు గేదెల గల్లంతు - రైతుల కన్నీరు

మల్లారం గ్రామంలో కురిసిన అకాల వర్షానికి నల్లవాగు ఉప్పొంగి ప్రవహించడంతో ఆరు గేదెలు గల్లంతయ్యాయి. నలమల రామకృష్ణ, వనమా రామకృష్ణ, మందడపు తేజ అనే రైతుల పాడి గేదెలే ఇవి. భారీ పెట్టుబడులతో పెంచిన పశువులు ఒక్కసారిగా పోవడంతో ఈ కుటుంబాలు దివాళా మోగుతున్నాయి. ఎగువ ప్రాంతాల వర్షాలకు కిన్నెరసాని ప్రాజెక్టులోకి 2500 క్యూసెక్కుల వరదనీరు చేరింది. వాగులు, వంకలు ఉప్పొంగిపోతుండటంతో అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ, మరింత అప్రమత్తత అవసరమని భావిస్తున్నారు.

# గేటు కారేపల్లి గేటు వద్ద నిలిచిన గూడ్స్ రైలు

**కారేపల్లి, మహా:** డోర్నకల్ జంక్షన్ నుండి భద్రాచలం రోడ్ వైపు వెళ్తున్న ఖాళీ గూడ్స్ రైలు బోగీలు మధ్య లింక్ తెగిన ఘటన కారేపల్లి మండలం గేట్ కారేపల్లి ఎల్ సి నెం.4 గేట్ సోమవారం రాత్రి చోటు చేసుకుంది. రైలు వ్యాగన్ల మధ్యలో ఉన్న లింక్ ఊడిపోవటంతో గేట్ మెన్ భుక్య శ్రీను గమనించాడు. వెంటనే లోకో పైలట్ కు గార్డ్ కు సమాచారం ఇవ్వటం తో రైలు ను ఆపారు. వెంటనే రైల్వే సిబ్బంది శ్రమించి గూడ్స్ బోగీల లింక్ ను కలపి మరమ్మతులు చెయ్యటం తో గూడ్స్ కదిలింది. దీంతో గేటు వద్ద గూడ్స్ రైలు గంట సేపు నిలిచిపోయింది.





## జూలై 23న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

**జూలూరుపాడు జూలై 21 (మహా):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ. (ఏఐవైఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా రాష్ట్ర వ్యాపిత బంద్ కు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాం



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 21 (మహా):** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఖమ్మం జిల్లా కేంద్రం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వివేకానంద, దామోదర రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్ బాబు, ధనసరి అనసూయ (సీతక్క), వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు అధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వర్షాకాలం అయినందున జిల్లా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తాగునీటి ప్రాజెక్టులు, చెరువులలో నీటి నిల్వలు స్థాయి- వినియోగం, వానాకాలం సీజన్ లో వ్యవసాయ సాగు, యూరియా నిల్వలు, ఎరువులు కొరత లేకుండా సమకూర్చడం, ప్రతి ఫర్టిలైజర్ షాపును తనిఖీలు చేపట్టి ఆయా షాపులలో ఉన్న నిల్వలు, నోటీస్ బోర్డులపై ఉంచిన వివరాల పరిశీలన చేసి పక్కదారి పట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జన జీవనానికి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్, రహదారులు తెగిపోకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ నెల నుండి ఇప్పటివరకు వర్షపాతం తక్కువగా నమోదైనప్పటికీ గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని, వాతావరణ సూచనలకు అనుగుణంగా జిల్లాలలో చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## దశాబ్ద కాలం దాటినా గోధుమ వాగు సమస్య తీరలేదు



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 21 (మహా):** కొత్తగూడెం రామవరం ప్రాంతాలను కలుపుతూ, గోధుమ వాగుపై నిర్మించిన వంతెన నిర్మించిన కాలం నుండి నేటి వరకు సమస్యలతో కూడుకొని ఉందని ఈ ప్రాంతం గుండా ప్రయాణిస్తున్న వాహనదారులు, పాదచారులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం వస్తే వంతెనపై నీరు నిలిచి, నీటి కోతతో వంతెన పై ఉన్న రోడ్డు గుంతల మయమై పోయింది. వర్షాలకు ఏర్పడ్డ గుంతలలో పడి వాహనదారులు అనేకమంది గాయాల పాలు అయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి . జాతీయ రహదారి కావడం వల్ల ఇతర ప్రాంత వాహనదారులకు విషయం తెలియక ప్రమాదాలకు గురి అవుతున్నారు. నీరు నిలవడానికి ప్రధాన కారణం రోడ్డు సరిగా వేయకపోవడం ఒకటైతే, వంతెన పై రెండు పక్కల మట్టి పేరుకు పోయి నీరు పోవలసిన రంధ్రాలు మూసుకుపోవడం మరో కారణంగా చెప్పవచ్చు . కార్పొరేషన్ అధికారులు వంతెనపై శ్రద్ధ పెట్టకపోవడం ఈ పరిణామానికి కారణమని కూడా చెప్పుకోవచ్చు. పాత బ్రిడ్జి పక్కనే కొత్తగా రెండో పక్క నిర్మించిన వంతెన పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉంది. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాల్సిన అధికారులు, ప్రజా సమస్యల కొరకు నిరంతరం శ్రమిస్తున్నామని చెప్పుకునే ప్రజా ప్రతినిధులు తక్షణమే దీనిపై శ్రద్ధ పెట్టి ప్రజల కు ఏర్పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ఈ ప్రాంత ప్రజల తరపు నుండి రామవరం పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేస్తోంది.

## సమితి సభ్యులుగా మండల నేతలు



**కారేపల్లి, మహా :** సీపీఐ జిల్లా సమితి సభ్యులుగా కారేపల్లి మండలానికి చెందిన ఇద్దరి నేతలకు చోటు లభించింది. ఈనెల 19,20 తేదిలలో మధిరలో జరిగిన జిల్లా మహాసభలలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో మండలానికి చెందిన మండల అధ్యక్షులు మాధారం కు చెందిన పాపినేని సత్యనారాయణ తో పాటు బాజుమల్లాయిగూడెం కు చెందిన ఉంగరాల సుధాకర్ లు జిల్లా సమితిలో చోటు సాధించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా చైతన్యంతోనే ప్రజా సమస్యల పరిష్కారం లభిస్తుందని ఆ దిశగా ప్రజలను నడిపించనున్నట్లు తెలిపారు. కారేపల్లి మండలంలో వనరులు ఉన్న ఆశించిన అభివృద్ధికి సాధించలేదన్నారు. దీనిపై సమగ్రంగా అధ్యయనం చేసి సీపీఐ శాసనపక్షనేత కూనంనేని సాంబశివరావు ద్వారా ప్రభుత్వ దృష్టికి తేనున్నట్లు తెలిపారు.

## వెంకటసాయినగర్‌లో బోనాలు



**కారేపల్లి, మహా:** కారేపల్లి వెంకటసాయి నగర్‌లో కాలనీ వాసులు సోమవారం బోనాల పండుగను జరుపుకున్నారు. కాలనీలోని మహిళలు బోనాలతో ఊరేగింపుగా కాలనీలోనూతనంగా ఏర్పాటు చేసిన గ్రామదేవతలు ముత్యాలమ్మ, బోడ్రాయిల వద్దరు చేరుకున్నారు. గ్రామదేవతలకు అభిషేకాలు నిర్వహించి బోనాలను సమర్పించారు. బోనాల కార్యక్రమంలో కాలనీలో సందడి నెలకొంది. ఈకార్యక్రమంలో చందవతు లక్ష్మణ్, రాంబాబు, కర్ణ, శంకర్, నాగేశ్వరరావు, లక్ష్మణ్, నాగేష్, సర్వన్, ఈశ్వర్, తారాచంద్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయమీర్ పెళ్లి కబురు.. కోయ భాషలో పెళ్లి పత్రిక



**మహా భద్రాచలం:** కోయ భాషలో పెళ్లి పత్రిక వచ్చేసింది. ఇప్పటివరకు తెలుగులో శుభలేఖలు వేసుకున్న ఆదివాసీలు ఇక తమ వాడుక భాష అక్షర రూపం దాల్చడంతో నూతన సరళికి శ్రీకారం చుట్టారు. ఆదివాసీ వాడుక భాషను లిపి రూపంలో తీసుకొచ్చే ప్రయత్నం చేసిన భద్రాచలం ఐ.టి.డి.ఎ సఫలీకృతమైందని చెప్పొచ్చు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.పాల్వంచ గ్రామానికి చెందిన కన్న రాజు అనే ఆదివాసి యువకుడికి భద్రాచలం జగదీష్ కాలనీకి చెందిన పూనే లక్ష్మీ శరణ్యతో ఆగస్టు 3న వివాహం ముహూర్తం ఖరారు చేశారు. ఈ క్రమంలో వీరి వివాహ వేడుక సంబంధించి కళ్యాణ ఆహ్వాన పత్రికను పూర్తిగా కోయ భాషలో ముద్రించారు. ఈ కళ్యాణ ఆహ్వాన పత్రిక చూడముచ్చటగా ఉంది.పందీర్ ముహూర్తం, పెళ్లి మూర్తం, మా సొంత నార్,కబూర్, కరంగానూర్ ఇయాల్ అంటూ...కోయ భాషలో శుభ ఘడియలు,వేదిక,విందు, ఆహ్వానించువారు ఈ పదాలను పొందుపరిచి భళా..ఆదివాసీ శుభ కళ్యాణ పత్రిక అనేలా రూపొందించారు. కళ్యాణ పత్రిక పై భాగాన భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్ ప్రేరణతో 'కోయ భాషలో పెళ్లి శుభలేఖ అంటూ ముద్రించి పి.ఓ పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. సోమవారం ఈ ఆహ్వాన పత్రికను భద్రాచలం ఐటీడీఏ పీవో ఛాంబర్ లో పిఓ రాహుల్ ఐఏఎస్ ఆవిష్కరించారు. కోయ భాష దినోత్సవం రోజునే కోయ భాషలో ఉన్న ఈ ఆహ్వాన పెళ్లి పత్రికను ఆవిష్కరించడం గమనార్హం.

## సంక్రాంతి కానుకగా మార్కెట్ యార్డ్



**ఖమ్మం, మహా:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా మార్కెట్ యార్డ్ ఆధునికరం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నాడు స్థానిక గ్రెయిన్ మార్కెట్ ఆధునికీకరణ పనులను మంత్రి తుమ్మల క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఊరి బయట ఉన్న మార్కెట్, ఊరి మధ్యలోకి వచ్చిందని, రఘునాథ పాలెం మండలంలో 100 ఎకరాల్లో నిర్మించాలని తలచానని తెలిపారు. 20 డివిజన్ల ప్రజలు మిర్చి ఘాటు తో ఇబ్బంది పడేవారని, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న సీఎం ను ఒప్పించి గతంలో అనుమతి పొందానన్నారు. మద్దులపల్లి మార్కెట్ ను కూడ అందుబాటులోకి తెచ్చానని తెలిపారు. ఈ మార్కెట్ ను అంతర్జాతీయ స్థాయిలో మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దాలని మంత్రి అన్నారు. మన మార్కెట్ ను దేశంలోని అన్ని మార్కెట్లు దిక్సూచి గా తీసుకోవాలన్నారు.

## రెండేళ్లుగా వరద నీటిలో రైతువేదిక

**బోనకల్లు,మహా:** బోనకల్లు మండలంలోని ఎల్. గోవిందాపురం గ్రామంలో నిర్మించిన రైతు వేదిక రెండు సంవత్సరాలుగా వరద నీటి ముప్పులో నిలబడిన స్థితిలో ఉంది. వర్షం పడితే చాలు ఊరంతా నీట మునిగిపోతుంది. స్థానికుల నివాసాలు, పంట పొలాలు, ప్రజా ఆస్తులన్నీ ప్రమాదంలో పడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదు. ఆరోగ్యశాఖ ఎప్పుడు జ్వరాల ముప్పుతో క్యాంపులు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రైతులు, గ్రామస్తులు గత రెండేళ్లుగా శాశ్వత పరిష్కారం కోరుతూ వినతులు చేస్తున్నా స్పందన లేదు. బోనకల్లు మండలంలోని గోవిందపురం (ఎల్.) గ్రామంలోని రైతు వేదిక స్థానికులకు ఎంతో ఉపయుక్తంగా ఉండాలి. కానీ వరద కాలంలో ఇది వరదనీటిలో మునిగిపోతూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తోంది. చిన్న వర్షం పడితే చాలు రైతు వేదిక పరిసర ప్రాంతాలు మడమ మట్టిగా మారిపోతున్నాయి. వర్షపు నీరు గ్రామం మీదుగా ప్రవహించి కొన్ని ఇళ్లను కోతకు గురిచేస్తోంది. కొన్ని ఇళ్లలో వరద నీరు ప్రవేశించి సామగ్రి దెబ్బతిన్న సందర్భాలూ ఉన్నాయి. దీంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# పురుగుల కిచిడి విషయంలో ప్రిన్సిపాల్, వార్డెన్ సస్పెన్షన్

- ప్రిన్సిపాల్ కం బ్యాక్ అంటూ విద్యార్థినిలు నిరసన
- ప్రిన్సిపాల్ తప్పు లేకపోయినా... ఎందుకు సస్పెండ్ చేశారని ప్రశ్నిస్తున్న విద్యార్థినులు
- ఆర్ సి ఓ విచారణలో ఈ విషయాన్నే చెప్పాం
- నేడు ఐటిడిఏపిఓని కలిసే అవకాశం



**మహా భద్రాచలం:** భద్రాచలం పట్టణంలోని గిరిజన ఆశ్రమ గురుకుల కళాశాలలో పురుగులతో కూడిన ఆహారం పెడుతున్నారని శనివారం విద్యార్థినిలు ఆహారం తినకుండా నిరసన వ్యక్తం చేస్తున్నారని కొన్ని మాద్యమాల ద్వారా ప్రచారం జరగడంతో ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ వెంటనే ఆర్ సి ఓ ని విచారణకు ఆదేశించారు. విచారణ అనంతరం అదే రోజు సాయంత్రం జరిగిన సంఘటన గురించి పి ఓ వివరణ ఇస్తూ... కిచిడీలో పురుగులు ఉన్న మాట వాస్తవమే అని, ఆ కిచిడి విద్యార్థినిలకు పెట్టకముందే వార్డెన్ విషయాన్ని ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువెళ్లడంతో, వేరే ఆహారం అప్పటికప్పుడు తయారు చేసి విద్యార్థినిలకు పెట్టడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా, పురుగులు పట్టిన బియ్యాన్ని జి సి సి కి వెనక్కి పంపడం జరిగిందని పేర్కొన్నారు. మళ్ళీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. అయితే సోమవారం గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, వార్డెన్ రాజేశ్వరి లను సస్పెన్షన్ చేస్తూ గురుకులాల సెక్రటరీ సీతాలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు.ప్రిన్సిపాల్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలని, ప్రిన్సిపాల్ మేడం కం బ్యాక్ అంటూ సోమవారం సాయంత్రం విద్యార్థినిలు కళాశాలలో నిరసన వ్యక్తం చేశారు.

### ప్రిన్సిపాల్ తప్పులేదు... విద్యార్థినులు

శనివారం అల్పాహారం కొరకు తయారు చేసిన కిచిడి తమకు పెట్టలేదని, కిచిడి లో పురుగులు ఉన్నాయని గ్రహించి, వెంటనే మాకు వేరే అల్పాహారం వండి పెట్టారని విద్యార్థినిలు పేర్కొన్నారు. మేము ఎటువంటి నిరసన వ్యక్తం చేయలేదని, ఎవరికి పిర్యాదు చేయలేదని, ఈ కళాశాలలో ఇంత వరకూ ఇటువంటి సంఘటన చోటుచేసుకోలేదని విద్యార్థినులు అంటున్నారు. ఇదే విషయాన్ని విచారణ కొరకు వచ్చిన ఆర్ సి ఓ కి తెలిపామని, అయినా ప్రిన్సిపాల్ ని ఎందుకు సస్పెండ్ చేసారని వారు ప్రశ్నిస్తున్నారు.

### మా భవిష్యత్ పై ప్రభావం చూపుతుంది...

భద్రాచలం ఆశ్రమ గురుకుల కళాశాలలో 600 మంది వరకూ విద్యార్థినులు ఉన్నారని, ఇక్కడ సి ఓ ఈ, ఆర్ట్స్, ఒకేషనల్, జనరల్ ఎం పి సి, బై పి సి కోర్సులతో పాటు ఐ ఐ టి, నీట్ లలో ప్రవేశానికి శిక్షణ ఇస్తారని, విద్యా బోధన దగ్గరుండి పర్యవేక్షించే నిబద్దతతో పనిచేసే ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయడం కారణంగా తమ భవిష్యత్ పై ప్రభావం చూపుతుందని విద్యార్థినులు తమ భాదను వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారిని కలిసి ప్రిన్సిపాల్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరనున్నట్లు పేర్కొన్నారు.

# పాలేరు జలాశయం కోసం సాగర్ నీటి విడుదల

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు కీలక చర్యలు చేపట్టారు. పాలేరు జలాశయంలో నీటి మట్టం భారీగా తగ్గిపోవడంతో, ఈ నెల 4వ తేదీ నుండి 11వ తేదీ వరకు సాగర్ జలాశయం నుంచి మొత్తం 1.7 టీఎంసీల నీరు విడుదల చేశారు. ప్రస్తుతం పాలేరు జలాశయం నీటి మట్టం 14 అడుగులకు చేరింది. ఇది మొత్తం నిల్వ సామర్థ్యం 24 అడుగులకు గణనీయంగా తక్కువ. దాంతో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యగా ఎడమ కాల్వకు మరోసారి నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. రైతుల పొలాల్లో వేసిన నారు మడ్లు ఎండిపోకుండా చూడాలని అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం ప్రతి రోజూ 2,000 క్యూసెక్కుల నీటిని పాలేరు జలాశయం నిండే వరకు ఎడమ కాల్వ ద్వారా విడుదల చేయనున్నారు. ఇది ఖమ్మం, మధిర, తల్లాడ, బోనకల్, కూనవరం ప్రాంతాల్లోని రైతులకు ఎంతో ఉపశమనం కలిగించనుంది. దీనివల్ల తాగునీటి సరఫరాతో పాటు, ప్రస్తుతం సాగు దశలో ఉన్న పంటలకు నాటు కాలంలో అవసరమైన తడి భూమి కూడా అందనుంది.

### సాగర్ నీటి మట్టం వివరాలు...

ఇటీవల నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలోనూ నాగార్జున సాగర్ జలాశయంలో సరిపడా నీరు నిల్వ ఉంది. సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 566.70 అడుగులకు (248.2946 టీఎంసీలు) చేరుకుంది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని సాగర్ నుంచి ఎడమ కాల్వ ద్వారా 2,258 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు, మొత్తంగా 4,058 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇది పాలేరు జలాశయానికి త్వరితగతిన నీటి చేరికకు దోహదం చేస్తుంది.

### ప్రజలకు, రైతులకు ప్రభుత్వం నుండి భరోసా...

నీటి విడుదలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. తాగునీటి అవసరాలతో పాటు వ్యవసాయానికి అవసరమైన నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు పేర్కొన్నారు. పాలేరు జలాశయం నిండితే ఖమ్మం మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో తాగునీటి సమస్య తీరనుంది.